# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745





సంపుటి : 01 | సంచిక : 136 | వరంగల్ | మంగళవారం, 10 ఫిబ్రవరి 2026 | పేజీలు : 02


# డ్రోన్ వినియోగానికి ఐటీడీఏ శిక్షణ

(ఏనిగండ్ల శ్రీనివాస్ రావు, సీనియర్ జర్నలిస్ట్)



రానున్న కాలంలో అధునాతన వ్యవసాయం విస్తరిస్తున్న కొద్దీ డ్రోన్ సహాయంతో చేసే సేవలకు, సాంకేతిక సేవలకు డిమాండ్ పెరుగుతుంది. దీన్ని దృష్టిలో పెట్టుకొని డ్రోన్ ఉపయోగించడంలో గిరిజన యువతకు నైపుణ్యం నేర్పించి, వారికి ఉపాధి కల్పించాలనె లక్ష్యంతో భద్రాచలం ఇంటిగ్రేటెడ్ ట్రైబల్ డెవలప్మెంట్ అథారిటీ (ఐటిడిఏ) నడుం బిగించింది. వ్యవసాయంలో వినూత్న మార్పులు చోటు చేసుకుంటున్నాయి డ్రోన్ ఆగమనంతో పురుగుమందులు, ఎరువులు పిచికారి చేయటం మరింత సులువు అయింది. యువజన శిక్షణ కేంద్రం వైటీసీలో డ్రోన్ సర్వీస్ టెక్నీషియన్ కోర్సును ఉచితంగా నేర్పిస్తున్నారు. 10వ తరగతి చదివిన విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానించగా 35 మంది చేరారు. సాంకేతిక నైపుణ్యాలతో రాటుదేలుతూ ఉపాధి వైపు అడుగులు వేస్తున్నారు. ఇక్కడ శిక్షణ పొందుతున్న వారికి ఉచిత భోజన వసతి కల్పించి రెండు నెలల పాటు నిపుణుల పర్యవేక్షణలో డ్రోన్ ఉపయోగించటంపై శిక్షణ అందిస్తున్నారు. చిన్నపాటి మరమ్మత్తులు నేర్చుకుంటున్నారు. బేసిక్స్ లో భాగంగా థియరీ చెప్పటం వల్ల ప్రాథమిక అవగాహన వస్తుంది. భవిష్యత్తులో ఎక్కువమంది దీనిపై ఆధారపడే అవకాశం ఉండటంతో ఐటీడీఏ దీనిపై దృష్టి పెట్టింది. అధిక దిగుబడికి, నీటి పొదుపు కోసం ఇది మంచి విధానం సాధారణ పద్ధతిలో మందును పిచికారి చేసేటప్పుడు ఎదురయ్యే ఆరోగ్య సమస్యలు ఇందులో ఉండవు అవసరమైన మేరకు మందు చల్లడం వల్ల ఆ పంటలకు నష్టం జరగదు ఇలాంటి ప్రయోజనాలు ఉన్న డ్రోన్ వ్యవసాయంలో ఎన్నో మార్పులు తీస్తుంది ఇందులో ప్రతిభ చూపితే ఉపాధి ఖాయంగా కనబడుతుంది. సొంతంగా గ్రామాల్లో డ్రోన్ సేవా కేంద్రాలు ఏర్పాటు చేసుకున్నా ఉపాధి వస్తుంది. డ్రోన్ కు ఉన్న బ్యాటరీ ద్వారా అర కిలోమీటర్ దూరం వరకు ఎగరగలదు ఇది 15 కిలోల బరువు ఉండగా దీనికి అమర్చే ట్యాంకులో పది లీటర్ల మందు ద్రావణాన్ని ఉపయోగించవచ్చు. పది నిమిషాల్లో ఎకరం పొలానికి మందు చల్లవచ్చు సమయం ఆదా అవుతుంది సరైన పరిణామంలో మందును పంటలకు చల్లడం వల్ల వృధా తగ్గుతుంది. శిక్షణ పూర్తయ్యాక డ్రోన్ కొనేందుకు ట్రేకార్ రుణాలను ఇచ్చే అవకాశం ఉంది.





## పోలింగ్ కేంద్రం పరిసరాల్లో నిషేధాజ్ఞలు అమలు

- వరంగల్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**పాలకుర్తి వాణి, హనుమకొండ :** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతల నిర్వహణలో పోలీసులు అంకితభావంతో పనిచేయాలని వరంగల్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. జనగామ, ఘన్పూర్, వర్ధన్నపేట, పరకాల, నర్సంపేట మున్సిపాలిటీల ఎన్నికల సందర్భంగా పోలింగ్ జరిగే ప్రాంతాల్లో శాంతి భద్రతల పరిరక్షణ కీలకమన్నారు. కేంద్రాలకు ప200 మీటర్ల పరిధిలో ప్రజలు ఐదుగురు అంతకంటే ఎక్కువ మంది గుంపులుగా చేరడం నిషేధించామన్నారు.ఈ నిషేధం 10 ఉదయం 6 గంటల నుండి 11 తారీకు రాత్రి 8 గంటల వరకు అమలులో వుంటుందని, ఎవరైనా ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని వరంగల్ పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.





# ఉత్తమ ఫలితాల సాధనకై కృషి చేయాలి

- విద్యార్థులకు విజయోస్తు పుస్తకాలు అందజేత
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

**పాలకుర్తి వాణి, జనగామ:** విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలంటే కష్టంగా కాకుండా ఇష్టంగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ సూచించారు. ప్రభుత్వం ఉన్నత పాఠశాల, జనగామ (స్టేషన్ రోడ్‌లో) పదవ తరగతి విద్యార్థుల కు నిర్వహించిన విజయోస్తు 2.0 స్టడి మెటీరియల్ కలెక్టర్ పంపిణీ చేశారు. మాట్లాడుతూ.. విద్యార్థులు తమ లక్ష్యాలను చేరుకునేందుకు నిర్దిష్టమైన టైమ్‌టేబుల్ ను రూపొందించుకొని, దానికి అనుగుణంగా క్రమశిక్షణతో అధ్యయనం చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఎ.యం.ఓ శ్రీనివాస్, హెచ్‌యం నర్సింహరెడ్డి, GCDO గౌషియా బేగం, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## జనగామలో బీర్ల ఐలయ్య ప్రచారం

**పాలకుర్తి వాణి, జనగామ:** జిల్లా కేంద్రంలోని బీరప్పగడ్డలో మున్సిపల్ ఎన్నికల చివరి రోజు ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డితో కలిసి డిసిసి అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ సంక్షేమ అభివృద్ధి పథకాలతో గెలుపుకు బాటలు పడ్డాయని నేతలు వ్యాఖ్యానించారు.





# తొర్రూరు మున్సిపల్‌లో కాంగ్రెస్ దే పైచేయి

## పది వేల మందితో హోరెత్తిన భారీ బైక్ ర్యాలీ

**పాలకుర్తి వాణి, తొర్రూరు :** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. పట్టణ ప్రధాన వీధుల గుండా సాగిన ఈ బైక్ ర్యాలీ కాంగ్రెస్ జెండాలతో, నినాదాలతో పట్టణాన్ని హోరెత్తించింది. యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులందరూ గెలుపొందడం ఖాయమన్నారు. ప్రజాసేవకే తమ కుటుంబం అంకితం అని, రానున్న రోజుల్లో మరింతగా సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు.



# నియోజకవర్గ బాస్ కు గులాబీ దండు అండ

- తొర్రూరు ప్రచారంలో పాలకుర్తి యువత జోష్
- దయాకర్ రావు సైన్యంలా ప్రచారంలో చొరవ

**పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి :** తొర్రూరు మున్సిపాలిటీ ప్రచారంలో గులాబీదండు స్పీడుతో దూసుకెళ్తుంది. గత కొన్ని రోజులుగా మాజీ మంత్రి దయాకర్ రావు ప్రచారంలో బిజీ బిజీగా నిమగ్నమయ్యారు. ముఖ్యంగా ఆయనకు పాలకుర్తి యువ నాయకులు సుమారు డజన్ మంది కీలక యువ కార్యకర్తలు వెన్నంటే ఉంటూ ప్రచారంలో అండగా దండగా నిలిచారు. వినయ్ రావ్ ఆధ్వర్యంలో కె.నరేష్ గౌడ్, మహేందర్ నాయక్, శోభన్ ముదిరాజ్ , భూక్య తిరుపతి, సురేష్‌నాయక్ తదితరులు రక్షణ కవచంలా ఉండి ప్రచారంలో సహకరించారు. రోడ్ షోతో పాటు కేటీఆర్ సభను సైతం విజయవంతం చేయడంలో అందరూ కీలక పాత్ర పోషించారు.





# జాతర ఏర్పాట్లు పరిశీలించిన డీసీపీ

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగామ జిల్లా పాలకుర్తిలోని శ్రీ స్వయంభు సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను వెస్ట్ జోన్ డిసిపి రాజా మహేంద్ర నాయక్ పర్యవేక్షించారు. ఆయన ఆలయంలో స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. 14 నుండి 18 వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల జాతర ఏర్పాట్లతో పాటు పార్కింగ్ ప్రదేశాలను, భక్తులకు ఏర్పాటు చేయబోయే సౌకర్యాల గురించి, వర్ధన్నపేట ఏసీపి అంబటి నరసయ్య, సీఐ జానకిరామ్ రెడ్డి, ఎస్సై పవన్ కుమార్ పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించినారు. సూపర్డెంట్ కొత్తపల్లి వెంకటయ్య పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సేవాలాల్ విద్యార్థి సేన క్రికెట్ టోర్నమెంట్



**పాలకుర్తి వాణి, హనుమకొండ:** కాకతీయ యూనివర్సిటీలో సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని కాకతీయ యూనివర్సిటీ బంజారా విద్యార్థులు, సేవాలాల్ సేన క్రికెట్ టోర్నమెంట్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తున్నారు. కాకతీయ యూనివర్సిటీ బంజారా గిరిజన విద్యార్థులందరూ ఈ టోర్నీలో పాల్గొంటున్నారు. విద్యతో పాటు శారీరక దృఢత్వం, వ్యాయామ విద్య ఆటలతో సోదర భావాన్ని పెంపొందించి సేవాలాల్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క బంజారా విద్యార్థి పాటుపడాలని వీసి తో పాటు విద్యార్థి సంఘం నేత అశోక్ నాయక్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ విభాగం ప్రొఫెసర్ రమేష్‌నాయక్, లైబ్రరీ ఇంచార్జ్ జవహర్, ప్రొఫెసర్ ఈసం నారాయణ ,హన్మకొండ సేవాలాల్ సేన అధ్యక్షుడు మురళి నాయక్, సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షులు సంతోష్‌నాయక్, కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు పవన్ నాయక్, శ్రీను, వెంకన్న, సచిన్, శ్రీకాంత్, అశోక్ పాల్గొన్నారు.

# కోతుల బెడదను అరికట్టండి



**పాలకుర్తి వాణి, పాలకుర్తి:** జనగామ జిల్లా పాలకుర్తి మండలం వల్మిడిలో కోతల బెడదతో ప్రజలు, రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై స్థానికులు గ్రామసభలో సర్పంచ్, అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. కోతులు బెడద వల్ల భయాందోళన చెందుతున్నారని, తక్షణమే కోతులను బెడద లేకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. సర్పంచ్, పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దొజు వంశీ, వీరమల్ల శ్రీకాంత్, కోల రాము, నరసింహ, తండ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఘనంగా పీఆర్టీయూ టీఎస్ జెండా ఆవిష్కరణ



**పాలకుర్తి వాణి, పెద్దవంగర :** PRTU TS ఆవిర్భావ దినోత్సవాన్ని మండల కేంద్రంలో సోమవారం నిర్వహించారు. ఆ శాఖ మండల అధ్యక్షులు గంగిశెట్టి రమేష్ కుమార్ జెండా ఆవిష్కరణ చేశారు. ఆయన అధ్యక్షులు.. మాట్లాడుతూ 1971లో మహబూబాబాద్ పట్టణంలో సామల యాదగిరి గారిచే స్థాపించబడిన సంఘం ఉపాధ్యాయుల సమస్యల సాదనే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. మండల విద్యాశాఖాధికారి బుదారపు శ్రీనివాస్, మండల జనరల్ సెక్రెటరీ మహమ్మద్ యకూబ్ పాషా, రాష్ట్ర బాధ్యులు శివరాత్రి అంజయ్య, సత్యనారాయణ, జిల్లా బాధ్యులు శ్రీధర్, వేణుమాధవ్, వాణి, శ్రీను, రమేష్, మండల బాధ్యులు విద్యాసాగర్, రజిత, బాల రాజు, ఉమాదేవి, సత్యనారాయణ, కవిరాజు, కన్న వెంకట శ్రీనివాసరావు, రాజలింగం, సదయ్య, కరుణ, సువర్ణ, అంబా భవాని, CRP సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# సుశ్రుత దేవర్ష్ వర్ధంతి



**పాలకుర్తి వాణి, పాలకుర్తి:** గూడూరులో సుశ్రుత దేవర్ష్ 7వ వర్ధంతి సోమవారం గ్రామంలో నిర్వహించారు. కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు, గన్నారపు సరోజన, సుశ్రుత తల్లి కందిక కోమల కుటుంబ సభ్యులు గ్రామస్తులు సమాది వద్ద నివాళులర్పించారు. జనగామ జిల్లా కన్వీనర్ గుండె ప్రమోద్, విలాస్, స్వప్న, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341